# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 11 జనవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8




## బీజేపీలో చేరిన పెద్దోళ్ళ దయాకర్

పార్టీ కండువ కప్పి ఆహ్వానించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, కేఎస్ రత్నం

చేవెళ్ల మండలం రామన్నగూడ గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ పెద్దోళ్ల పర్మయ్య కుమారుడు పెద్దోళ్ల దయాకర్ భారతీయ జనతా పార్టీలో చేరారు. శుక్రవారం చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం పార్టీ కండువా కప్పి, ఆహ్వానించారు.

వివరాలు 2లో

# వామ్మో.. ఇవేం చార్జీలు

## హైదరాబాద్ నుంచి ఏపీకి డబుల్ చార్జీలు

## భారీగా పెంచేసిన ప్రైవేట్ వాహనదారులు, ట్రావెల్స్ ఏజన్సీలు



**హైదరాబాద్, జనవరి 10(నినాదం న్యూస్):** సంక్రాంతి సీజన్ అంటే.. అందరికీ పండగే. సామాన్యులకు భక్తి.. వ్యాపారులకు మాత్రం భుక్తి. జనాలను దోచుకోడానికి అనుకూలించే పర్ఫెక్ట్ సీజన్ ఇది. పండక్కి జనం ఇంటికి వెళ్లి కుటుంబాలతో పాటు ఎంజాయ్ చేయడం అనాదిగా వస్తున్న ఆచారం. ఇందుకోసం ప్రజలు ఎలాగైనా గమ్యం చేరుకునే ప్రయత్నాలు చేస్తారు. బస్సుల్లోనో.. రైళ్లలోనో.. ఫ్లైట్స్ బుక్ చేసుకునో.. క్యాబ్‌లు మాట్లాడుకోనో.. వెళ్తుంటారు. ఇదే అదనుగా ప్రైవేట్ వాహనదారులు, ట్రావెల్స్ ఏజన్సీలు పండగ బాదుడుకి తెరతీశాయి. టికెట్ రేట్లు భారీగా పెంచేస్తున్నాయి. సాధారంగా వెయ్యిరూపాయలు ఉండే టికెట్ ధర రెండింతలు పెంచేసేశారు ట్రావెల్స్ బస్సుల వ్యాపారులు. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లాలంటే వెయ్యి లోపే ఖర్చయ్యే చోట 1500 నుంచి 2500 వరకు పెట్టాల్సి వస్తోంది. పండగంతా గోదావరి జిల్లాల్లోనే కనిపిస్తుంది. అక్కడకు స్థానికులే కాదు.. తెలుగు రాష్ట్రాల నుంచి చాలమంది సంక్రాంతికి వెళ్తుంటారు. దీంతో రాజమండ్రి టికెట్ హైదరాబాద్ నుంచి 1500ని మించదు కాని.. ఈసారి స్లీపర్ 4వేల రూపాయలుగా పెట్టేశారు. ఈ దోపిడీ ఏంటని ప్రయాణీకులు తలలు

మిగతా2లో

## సీఎం రేవంత్, మంత్రి కోమటిరెడ్డిపై

# ప్రివిలేజ్ మోషన్ పెడుతాం..

## గేమ్ ఛేంజర్ టికెట్ల రేట్ల పెంపుపై హరీశ్‌రావు

**హైదరాబాద్, జనవరి 10(నినాదం న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. గేమ్ ఛేంజర్ సినిమాకు టికెట్ల రేట్ల పెంపుదల విషయంలో సీఎం, మంత్రిని హరీశ్‌రావు తప్పుబట్టారు. అసెంబ్లీ సాక్షిగా చేసిన ప్రకటనను రేవంత్ సర్కార్ తుంగలో తొక్కిందంటూ మాజీ మంత్రి నిప్పులు చెరిగారు. పుష్ప-2 మూవీ విడుదల సందర్భంగా తొక్కిసలాట జరిగి ఒక మహిళ మృతి చెందారు, ఇక మీదట సినిమాలకు స్పెషల్ ప్రివిలేజ్ ఇచ్చేది లేదంటూ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన

మిగతా2లో



## ఉద్యమాన్ని ఉధృతం చేసిన

# ఆశా వర్కర్లు..

## హామీలు నెరవేర్చాలని ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడి



వివరాలు 2లో



# వామ్మో.. ఇవేం చార్జీలు

**(మొదటిపేజీ తరువాయి..)**

పట్టుకుంటున్నారు. నాన్ ఏసీ అయితే 2వేలు ఉంది. వైజాగ్‌కు ఆర్టీసీ బస్సులో 2వేల రూపాయల లోపే టికెట్ ఉంటే.. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు 3వేల నుంచి 5500 వరకు వసూలు చేస్తున్నాయి. స్లీపర్ అయితే 6వేల వరకు ఉంటున్నాయి.రైళ్లలో రద్దీ మామూలుగా లేదు. రెండు మూడు రాష్ట్రాల్లో పండగ ఉండడంతో రైళ్లు రద్దీగా ఉన్నాయి. అంతేకాదు లేటుగా నడుస్తుండడం కూడా ప్రయాణికులపై ఎఫెక్ట్ పడుతోంది. దీంతో ఫ్లైట్లను ఆశ్రయిస్తున్నారు చాలా మంది ప్రయాణికులు. హైదరాబాద్ నుంచి గన్నవరం, రాజమండ్రి, వైజాగ్‌కు వెళ్లేందుకు జనం ఎగబడుతుండడంతో ఇదే అదనుగా.. పలు కంపెనీలు చార్జీలు పెంచేశాయి. రాజమండ్రి వెళ్లాలంటే 12 వేల నుంచి 15వేల వరకు టికెట్ కనిపిస్తోంది. వైజాగ్ టికెట్ కొనాలంటే 15వేలకు తగ్గడం లేదు. దీంతో జనం పండగ చేసుకునేందుకు దాచుకున్న సొమ్మంతా.. నిలువు దోపిడీ చేస్తున్నాయి ట్రావెల్స్ కంపెనీలు. ఇక క్యాబ్‌లో వెళదామన్నా పండగ రష్‌ను క్యాష్ చేసుకుంటున్నారు. ఇంటికెళ్లే దారేది అన్నట్లు తల పట్టుకుంటున్నాడు సామాన్యుడు.

## సీఎం రేవంత్, మంత్రి కోమటిరెడ్డిపై ప్రివిలేజ్ మోషన్ పెడుతాం..



**(మొదటిపేజీ తరువాయి..)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెండు వారాలు కూడా తిరగకముందే ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా మాట మార్చారు అని హరీశ్‌రావు విమర్శించారు. టికెట్ రేట్లు పెంచేది లేదంటూ అదే అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలు సైతం స్వల్ప వ్యవధిలోనే నీటి మూటలు అయ్యాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన దానికే విలువ లేకపోతే ఎట్లా ? అసెంబ్లీని కూడా తప్పుదోవ పట్టిస్తూ టికెట్ రేట్లు, అదనపు షోలకు అనుమతి ఇవ్వడం సభను అవమానించడమే. అసెంబ్లీని తప్పుదోవ పట్టించినందుకు ముఖ్యమంత్రిపై, మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన కింద ప్రివిలేజ్ మోషన్ పెడతాం అని హరీశ్‌రావు తెలిపారు. మాట తప్పం, మడమ తిప్పం అంటూ బీరాలు పలికి ఇప్పుడు టికెట్ రేట్ల పెంపునకు ఎలా అనుమతి ఇచ్చారు? ఎవరికి లబ్ధి చేకూర్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు? గతంలో మీరు బెనిఫిట్ షోలకు, టికెట్ రేట్ల పెంపునకు అనుమతి ఇవ్వడం వల్లే ఒక మహిళ మృతి చెందారు, మరో పసివాడు ఇంకా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ పాపం మీ ప్రభుత్వానిదే కదా రేవంత్ రెడ్డి. ఆ దురదృష్ట ఘటనను మరిచిపోకముందే ఎందుకు ఈ యూ టర్న్ దీని వెనుక ఉన్న మర్మం ఏమిటి? అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# ఉద్యమాన్ని ఉధృతం చేసిన ఆశావర్కర్లు..

### • హామీలు నెరవేర్చాలని ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడి



**హైదరాబాద్, జనవరి 10(నినాదం న్యూస్):** రాష్ట్రంలో ఆశా వర్కర్లు ఉద్యమబాట పట్టారు. తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా ఆశా కార్యకర్తల సమస్యలపై శాసనసభలో చర్చించాలని కోరుతూ.. ఈనెల జనవరి 10న ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ధర్నాలు, చేపట్టాలని ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. అందులో భాగంగా ఖమ్మం జిల్లాలో పిలుపునిచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయం ఆశా వర్కర్లు ధర్నా చేపట్టారు. ఆశాల పట్ల ప్రభుత్వ వైఖరి నశించాలంటూ నినాదాలు చేశారు. అలాగే వికారాబాద్ జిల్లా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని ఇంటిని ముట్టడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. దీంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు, ఉద్యోగభద్రత కోసం పదిహేడేళ్లుగా పోరాడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. జాబ్‌చార్ట్ లేకుండా నిర్ణీత పనే కాకుండా సర్వేలకు, ఇతర పనులకు వినియోగిస్తూ శ్రమదోపిడీకి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# బీజేపీలో చేరిన పెద్దోళ్ల దయాకర్





### • పార్టీ కండువ కప్పి ఆహ్వానించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, కేఏస్ రత్నం

**చేవెళ్ల, జనవరి 10(నినాదం న్యూస్):** చేవెళ్ల మండలం రామన్నగూడ గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ పెద్దోళ్ల పర్మయ్య  కుమారుడు పెద్దోళ్ల దయాకర్ భారతీయ జనతా పార్టీలో చేరారు.శుక్రవారం చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం పార్టీ కండువా కప్పి  ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశం మొత్తం నరేంద్ర మోడీ  పాలనను చూసి ఆయన దేశానికి చేసిన సేవను చూసి చాలామంది భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారన్నారు. అదేవిధంగా పార్టీలో చేరిన దయాకర్ ను అభినందించాడు. ఆయనతోపాటు వచ్చిన వారందరినీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి చేవెళ్ల మండల అధ్యక్షులు పాండురంగారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి బిజెపి నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆంజనేయులు విట్టల్ రెడ్డి శర్వలింగం మహేందర్ కృష్ణ గౌడ్ కృష్ణ మిట్ట రంగా రెడ్డి కుమార్ గౌడ్ మల్లారెడ్డి సత్యనారాయణ అల్లాడ శ్రీనివాస్ రెడ్డి అభిలాష్ మధుకర్ రెడ్ జయశంకర్ చంద్రశేఖర్ రెడ్డి మాణిక్య రెడ్డి ప్రవీణ్ అశోక్ శ్రీనివాస్ కుమ్మరి కృష్ణ ప్రశాంత్ రెడ్డి జై సింహా చాకలి శ్రీనివాస్ బాల్ రెడ్డి కరుణాకర్ మహేందర్ మల్లేశ్, సంపత్, రమేష్,రామచంద్రయ్య,దామోదర్, దర్శన్, గోపాల్, శ్రీనివాస్, వీరయ్ రామన్నగూడ గ్రామ ప్రజలు పెద్దలు నాయకులు మరియు చేవెళ్ల మండల నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి జన్మదిన వేడుకలు



**అల్వాల్, జనవరి 10 (నినాదం న్యూస్):** మల్కాజ్గిరి నియోజకవర్గం వెంకటాపురం డివిజన్లో రాష్ట్ర ఓబిసి నాయకులు చిత్రాల సంతోష్ సాగర్ గ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ గౌరవనీయులు మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు శ్రీ సీతారామ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో అభిషేకం కుంకుమ, అర్చన, కొబ్బరికాయలు కొట్టడం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ 135 డివిజన్ వెంకటాపురం కార్పొరేటర్ సంజీవ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అశోక్ కుమార్, శివకుమార్, నందకుమార్ , మల్లేష్ యాదవ్ సురేష్, ముత్యాలు, పాషా, రాము ,ఉదయ్, ప్రదీప్ , కుమార్, చిన్న, మహిళా నాయకులు, పద్మ ,రాధా, జ్యోతి , సమీనా ,రజియా, ఫాతిమా, యూత్ నాయకులు ఆకాష్ ,హరి, ఆలయ ప్రధాన అర్చకులు  శివశంకర్ శర్మ  పురోహితులు ఆకాష్ ,తరుణ్, పాల్గొనడం జరిగింది.

# సేవే..శ్వాసగా..



**నిరుద్యోగిని ఉద్యోగిగా మార్చలన్న సంకల్పం హాలో అన్నా ఆపద.. నేనున్నాను తమ్ముడు.. పుట్టిన ప్రాంతమే కాదు చుట్టురా సుంకిరెడ్డి మార్క్ మాధవ సేవే మానవ సేవాభావంతో ఉరకలు రాజకీయ ఆలోచనలేని సేవాతాత్పరి రాఘవేంద్రరెడ్డి కల్వకుర్తి యువతకు స్కిల్ ప్యాక్టరీతో చేయూత పేద కుటుంబాలకు ఆర్థిక, విద్యా, వైద్య సేవలు అందించడమే ఆయన జీవితాశయం ఐక్యతా ఫౌండేషన్ ద్వారా అన్ని రకాల సేవలను పేదలకు అందజేత.**





**మహేశ్వరం, జనవరి10 (నినాదం న్యూస్) :** ప్రస్తుత సమాజంలో ఎదుటి వ్యక్తిని నవ్వుతూ పలకరించే పరిస్థితి లేని రోజులివి..కాని ఇలాంటి ప్రస్తుత కాలంలో సమాజ సేవ, మానవ సేవే శ్వాసగా జీవిస్తున్నారు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. ఆయన మధ్య తరగతి కుంటుంబానికి చెందిన వ్యక్తి అయినప్పటికి తాను పుట్టిన ప్రాంతానికి తన నియోజకవర్గానికి ఏదైనా చేయాలి, ఇక్కడి యువతను అన్ని రంగాల్లో తీర్చి దిద్దాలి అనే సంకల్పం ఆయన ఖండాంతరాలు దాటించి ఉద్యోగం, వ్యాపారం, కంపెనీల స్థాపన వైపు అడుగులు వేయించింది. ఆయన సంపాదనే ధ్యేయంగా పని చేయాలేదు... నా దేశానికి నేను పుట్టిన ప్రాంతానికి ఆ ప్రజలకు తనకు చేతనైనంత సహాయం, సేవ చేయాలనే తపనతోనే ఎంతో శ్రమించారు. ఆయన ఆశయం నేరవేర్చుకోవడం కోసం ఆహర్నిశలు శ్రమించి చివరకు తన దేశానికి, తాను పుట్టిన ప్రాంతానికి వన్నె తెచ్చే విధంగా సేవలు చేయడం మొదలు పెట్టారు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.

**పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటూ...**

తన కల్వకుర్తి నియోజకవర్గం యువతలోని నైపుణ్యాన్ని వెలికి తీసి ప్రయోజకులుగా మార్చడానికి ప్రభుత్వ సహకారం ఉన్నా. లేకున్నా.. స్వచ్ఛందంగా స్వంత డబ్బులతో ఓ స్కిల్ ప్యాక్టరీని ఏర్పాటు చేయాలనే సదుదేశ్యంతో ఫ్యాక్టరీ నిర్మాణానికి నాందిపలికారు మన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. విద్యార్థులు ఆయా రంగాలలో ప్రతిభా పాటవాలు ఉన్నప్పటికీ ప్రోత్సాహం లేక మరుగున పడిపోతున్న ఈ తరుణంలో రాఘవేందర్ రెడ్డి ఐక్యతా ఫౌండేషన్ ను స్థాపించి ఆ ఫౌండేషన్ ద్వారా మారుమూల కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రతి మారుమూల పల్లె, తండా, పట్టణాలు, మున్సిపాలిటీ అనే తేడా లేకుండా ప్రతి చోటా నిరుపేదలకు, నిరుద్యోగులకు, ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికి నేనున్నాను అనే భరోసాతో సేవలను అందిస్తున్నారు.

**ఆపద ఏదైనా...అవసరం ఏదైనా... నేనున్నాను..**

అన్నా ఆపదలో ఉన్నా.. అని ఒక ఫోన్ కాల్ చేస్తే చాలు నేనున్నాను తమ్ముడు అంటూ వచ్చి వాలిపోయి తన ఆపద అనుకుని ఆ ఆపద నుంచి వారిని కాపాడుకుంటాడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. ఆయనకు కుల, మతాలతో సంబంధం లేదు..ఆపద అని ఆయనకు తెలిస్తే చాలు ఇట్టే వచ్చి ముందు నిలబడతాడు. నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం మాత్రమే కాదు విద్య, వైద్య పరమైనా సహాయం కోసం తన డబ్బును వారికి అందజేస్తుంటారు. ఆయన కల్వకుర్తి నియోజకవర్గంలో ఎక్కడ ఏ గుడి నిర్మించిన ఆ గుడికి రెండు నుండి ఐదు లక్షల వరకు ఆర్థిక సాయం చేస్తుంటారు. ఆ ప్రాంతంలో ఎవరైనా వ్యక్తి చనిపోతే ఆయన దహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందించడమే కాదు దగ్గర ఉండి దహనసంస్కారాలు చేస్తూ పాడె మోసి ఆ కుటుంబాలను ఓదార్చు సొంత బిడ్డలా దగ్గర ఉండి కుటుంబ బాధ్యతలు మోస్తు సాయం అందిస్తూ ఆ కుటుంబ ఉన్నతి సాయం చేస్తుంటారు సుంకిరెడ్డి.

**యువత నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు కృషి :**

మేక్ ఇన్ ఇండియా పేరిట స్వదేశీ పరిజ్ఞాణంతో ఎన్నో నూతన ఆవిష్కరణలకు తెరలేపారు. అదే ఒర వడి కొనసాగించి స్థానిక యువత నైపుణ్యాలను వెలికి తీయడానికి స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంత యువతకు మహార్దశ వచ్చినట్లే అని చెప్పవచ్చు. రకరకాల పరిశోధనలు జరిగి అద్భుతమైన ప్రజా ఉపయోగకరమైన సాధనాలు కనిపెట్టారు. గాలిలో ఎగరడం నీటిలో ఈదడం, ప్రమాదరకమైన వైరస్లకు మందులు కనిపెడుతూ ప్రపంచం ఎంత ఆధునికీకరణతో ముందుకు వెళ్తున్న ఎదో వెలితి మిగిలి ఉందని ఆయన గమనించారు. నిరుద్యోగ సంక్షోభం ఏర్పడింది. ఉద్యోగాలు లేక ఉపాధి కరువై యువత నిర్వీర్యమవుతుంటే చూసి వారి బాధకు తట్టుకోలేక ఐక్యతా ఫౌండేషన్ చైర్మెన్ టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్కిల్ ప్యాక్టరీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.

**స్కిల్ ప్యాక్టరీతో యువతకు ఉపయోగం..**

ఒక ఫ్యాక్టరీలో సరుకులు ఎలా ఉత్పత్తి అవుతాయో స్కిల్ ప్యాక్టరిలో సైతం యువ తకు నైపుణ్యం కల్పించి కంపెనీకి ఉపయోగపడేలా యువతను తీర్చిదిద్దుతారు. ఐటి, ఫార్మ, ఇనుము, కాస్మోటిక్ డైరీ, వ్యవసాయం, జర్నలిజం చివరికి రాజకీ యాలలో సైతం నైపుణ్యం కల్గించే పని స్కిల్ ప్యాక్టర్ చేస్తోంది. ప్యాక్టరీలో నైపుణ్యం కల్గించే పని వచ్చిన వారిని వారు ఏ ప్యాక్టరీకి అవసరం ఉంటుందో వారికి అప్పచెబుతారు. ఇదంతా ప్యాక్టరీ వారే చూసుకుంటారు. ఫ్యాక్టరీలో నైపుణ్యం కల్గించడం.. నైపుణ్యం కల్గిన వారిని అవసరమైన కంపెనీలో చేర్చడం వంటి పనులు చేసి యువతలో భరోసా నింపుతోంది. ఈ నెలలో కల్వకుర్తిలో స్కిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు







చేయడంతో నిరుద్యోగ యువతకు మహర్ధశ రానుంది. యువతలో నైపుణ్యం పెండమే లక్ష్యం ఐక్యతా ఫౌండేషన్ చైర్మెన్ టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి యువతలో నైపెణ్యం పెంచడమే లక్ష్యంగా స్కిల్ ఫ్యాక్టరీ ముందుకు వెళ్తుంది. తెలంగాణ స్కిల్ ఫ్యాక్టరీలో యువత చేరితే వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని ప్రయోజకులను చేసే బాధ్యత స్కిల్ ఫ్యాక్టరీ తీసుకుంటుంది. ముఖ్యంగా యువత ఉద్యోగాలు లేక ఆందోళనలో ఉన్నారు. వీరికి భరోసా ఇవ్వడానికి స్కిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయబోతున్నాం. ఈ ప్యాక్టరీలో చేరి ప్రయోజకులుగా మారి కుటుంబానికి మేలు చేకూరేలా ఉద్యోగస్తులుగా మారాలని నేనుమనుస్పూర్తిగా కోరుతున్నా.

# ఆర్ఓబీ తారు రోడ్డు పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, జనవరి 10(నినాదం న్యూస్) :** కరీంనగర్ తీగల గుట్టపల్లి ఆర్ఓబి వద్ద తారు రోడ్డు పనులను శుక్రవారం రోజున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఆర్ ఓ బి వద్ద జరుగుతున్న నిర్మాణ పనులతో ఆ ప్రాంతం మీదుగా ప్రయాణించే వారి కష్టాలను స్థానిక కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ ఇటీవల కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టి కి తీసుకువెళ్లారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన మంత్రి బండి సంజయ్ రూపాయలు 36 లక్షలతో తారు రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించారు. శుక్రవారం రోజున కార్పొరేటర్ శ్రీనివాస్, స్థానిక నాయకులతో కలిసి మంత్రి బండి సంజయ్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన అనంతరం. కరీంనగర్ రైల్వే స్టేషన్ ను సందర్శించారు. ఆర్ఓబి వద్ద ప్రయాణికుల కష్టాలను తీర్చిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు డివిజన్ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కార్పొరేటర్ శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**- మానవత్వం చాటుకున్న సహచర ఉద్యోగులు**

**జమ్మికుంట, జనవరి 10 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బండి వెంకటేష్ అనే గుమస్తా గత నెల మూడో తేదీన అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సహచర గుమాస్తా ఉద్యోగులు శుక్రవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 53 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. జమ్మికుంట



పట్టణంలో గుమస్తాగా విధులు నిర్వహిస్తున్న వెంకటేష్ అనారోగ్యంతో మృతిచెందగా గుమస్తాల సంఘం అధ్యక్షులు పోశాల వెంకన్న ఆధ్వర్యంలో గుమస్తాలు అందరూ కలిసి అత్తిదారుల సహాయంతో 53000 కలెక్ట్ చేసి వాటి రూపాయలను మృతుడి కూతురైన అన్విత శ్రీ పేరుమీద సుకన్య యోజన పథకంలో పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేశారు. తనతో పని చేసిన గుమస్తాకు అండగా తాము ఉన్నామని తెలియజేస్తూ ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతని అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమానికి కమిటీ సభ్యులు అర్ధిదారులు పాల్గొన్నారు

# ఉత్తర తెలంగాణను ఎడ్యూకేషన్ హబ్‌గా తీర్చి దిద్దుతా

**- రాజకీయాల్లో రోల్ మాడల్‌గా ఉంటా**

**- గోపాల్ రావు పేట్ ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**కరీంనగర్, జనవరి 10(నినాదం న్యూస్) :** రానున్న రోజుల్లో ఉత్తర తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ వి. నరేందర్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం రామడుగు మండలం గోపాల్ రావు పేట్ లో పట్టబదులో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు..ఆత్మీయ సమ్మేళనం కు విచ్చేసిన నరేందర్ రెడ్డికి 500 మంది స్థానిక యువత భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. బైక్ ర్యాలీ షానగర్ నుండి పెగడపల్లి, బూరుగుపల్లి మీదుగా గోపాల్ రావు పేటకు చేరకుంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో ఉపాధి లేక ఇతర దేశాలకు వలసలు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు కృషి చేస్తానని అన్నారు. విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తాను .రాజకీయాల్లోకి వచ్చియువత కు రోల్ మాడల్ గా ఉంటానని వెల్లడించారు. నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి వాటిని బలోపేతం చేస్తానని అన్నారు.. లైబ్రరీలన్నింటిని సెంట్రల్ లైబ్రరీ మార్చుతూ. 24/7 వైఫై సౌకర్యం నిరుద్యోగ యువతకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ విద్యాసంస్థల పరిరక్షించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతానని వెల్లడించారు. నిరుద్యోగ



యువతను మోసం చేసేందుకు పారాచుట్ లీడర్లు వస్తున్నారని వారి పట్ల అప్రవృత్తంగా ఉండాలని అన్నారు.ఉత్తర తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి స్టేడియం ను నిర్మిస్తానని పేర్కొన్నారు. ప్రైవేటు జూనియర్ డిగ్రీ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసేందుకు ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. పార్ట్ టైం, గెస్ట్, కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యలు పరిష్కరించి వారికి అండగా ఉంటానని పేర్కొన్నారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని.. గోపాల్ రావు పేట పరిధిలోని తన మిత్రులు శ్రేయోభిలాషులు తాము ఓటు వేయడంతో పాటు ఒక్కొక్కరు మరో 10 ఓట్లు వేయించి తన గెలుపులో కీలక పాత్ర పోషించాలని ఆశాభావం వ్యక్తం చేశారు..

# వైభవంగా కొత్తకొండ వీరభద్ర స్వామి కల్యాణం

**- మొదలైన జాతర బ్రహ్మోత్సవాలు**

**భీమదేవరపల్లి జనవరి 10 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో కొలువై కోరిన వారి కోర్కెలు తీర్చే కోరమీసాల శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టం వీరన్న కల్యాణ వేడుక ధ్యాన మండపంలో శుక్రవారం అత్యంత వైభవోపేతంగా జరిగింది. వీరన్న శరణు శరణు అంటూ జయ జయ ధ్వానాల మధ్య ధ్యాన మండపం ప్రాంగణమంతా మార్మోగింది. కన్నుల పండువగా జరిగిన వీరన్న కల్యాణాన్ని తిలకించడానికి భక్తులు బారులు తీరారు. వీరశైవ ఆగమ శాస్త్రం ప్రకారం వేద పండితులు, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా శుక్రవారం రాత్రి మాంగళ్యధారణతో వీరభద్ర స్వామి, భద్రకాళి అమ్మవార్ల కల్యాణ క్రతువు అంగరంగ వైభవంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు మేళతాళాలతో జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఈవో కిషన్ రావు సమర్పించారు. వీరభద్రుడి కల్యాణానికి అశేష భక్తజనం తరలివచ్చారు. అధికారులు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో



దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామాల సునీత, కూడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి పొన్న మంజుల, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షుడిగా శ్రీరామోజు శ్రీనివాస్





**భీమదేవరపల్లి జనవరి 10 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజక వర్గం లోని భీమదేవరపల్లి మండల లో భారతీయ జనతా పార్టీ జాతీయ రాష్ట్ర పార్టీలోని సంస్థగత నిర్ణయంలో భాగంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి అధ్యక్షులు నియామకం జరుగుతుంది. అదేవిదంగా భీమదేవరపల్లి మండల అధ్యక్షులు గా శ్రీరామోజు శ్రీనివాస్ ను నియమించడం జరిగింది. అయన మాట్లాడుతూ నన్ను నమ్మి మండల పార్టీ అధ్యక్షులు గా నియమించిన కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్. హన్మకొండ జిల్లా అధ్యక్షులు శ్రీమతి రావు పద్మ. సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి . రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గం కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి. పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్. దొంగల కొమురయ్య సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యక ధన్యవాదలు. నాకు నమ్మి ఇచ్చిన ఈ పదవికి న్యాయం చేస్తానని నమ్మకన్ని వమ్ము చేయనని అందరిని కలుపుకొని పార్టీనీ అభివృద్ధి నీ చేస్తానని తెలియజేస్తున్నాను.

## నవీన ఆదర్శ పాఠశాలలో సంక్రాంతి సంబురాలు



**కొడంగల్ నినాదం :** కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ హైస్కూల్ లో ముందస్తుగా స్వామి వివేకానంద జయంతి మరియు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో విద్యార్థులకు చిత్రలేక,వ్యాసరచన ఉపన్యాస,ముగ్గుల పోటీలు గాలిపటాలు ఎగురవేయడం వంటి పలు పోటీలు నిర్వహించారు.ఈసందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు.వివేకానంద జయంతిని పురస్కరించుకొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివేకానంద జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ డి వెంకటయ్య ,ప్రిన్సిపాల్ డి.వి.నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష. ఉపాధ్యాయుల బృందం శకుంతల, నాగేంద్రమ్మ, మేరాజ్, సునీత, సంగీత, అరుణ జ్యోతి , అరుణ, ఫాతిమా,అత్తిక్, తదితరులు పాల్గొన్నారు.

## పండగ సెలవులకి పిల్లలని తీసుకురావడానికి వెళ్తూ తండ్రి మృతి

**- రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి**





**భీమదేవరపల్లి జనవరి 10 (నినాదం న్యూస్) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ముల్కనూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వేలేరు మండలం ఇచ్చుల్లపల్లి కన్నారం అమ్లెట్ విలేజ్ కి చెందిన మిడిదొడ్డి రాజ్ తన వ్యవసాయ పనులు ముగించుకుని తన పిల్లలను సంక్రాంతి పండుగ సెలవులకి ఇంటికి తీసుకురావడం కోసం బైక్పై వెళ్తుండగా మల్లారం గ్రామ శివారులో కొత్తకొండ నుండి అతివేగంగా వస్తున్న ట్రాక్టర్ దాటుతుండగా ట్రాక్టర్ వెనుక డబ్బా రాజు చేతికి బలంగా తగలగా అదుపుతప్పి వెనకాల వస్తున్న కారుని బైక్ తగిలి ఇద్దరు కిందపడి పోయారు. రాజ్ స్పృహ తప్పిపోగా హనుమకొండలోని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు స్వామి రాజు చికిత్స పొందుతూ మరణించారు. ముల్కనూర్ ఎస్సై సాయిబాబా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ వారిని దర్శించుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట, జనవరి 10(నినాదం ):**వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని శుక్రవారం వేకువ జామున నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వరుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నానన్నారు.

నర్సంపేటలో...

భూ నీ ళసమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఉదయం 4 గంటల నుండి స్వామివారికి అంగరంగ వైభవంగా పంచామృత స్నాపన అభిషేకం జరిగినది. అనంతరం అలంకరణ 5 గంటలకు ఉత్తర ద్వార దర్శనంజరిగింది.ఆ శ్రీయపతినీ భక్తులందరూ ఉత్తర ముఖముగా దర్శనం చేసుకుని తన్మయత్వానికి లోనై భక్తులు పరవశులయినారు.అనంతరం సేవా కాలము పాశుర విన్నపము ఆరగింపు తీర్ధ ప్రసాద వితరణ జరిగినది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు స్వామివారిని భక్తులు దర్శనం చేసుకుని ధన్యులు అయినారు.భక్తుల మనో భావాలు స్వామివారు తీర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని ఎర్ర



జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో వెన్ శెట్టి శ్రీనివాస్,దుబ్బా రమేష్,రామగోని సుధాకర్ గౌడ్,భక్తులు శిరీష,శైలజ,సత్యవతి,పద్మ లక్ష్మి,శ్రీవిద్య,సంధ్య,సుకన్య ప్రధానార్చకులు రామానుజాచార్యులు ఆలయ చైర్మన్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకున్న పెండెం రామానంద్

నర్సంపేట లోని శ్రీ వెంకటేశ్వర స్వామిని టీపిసీసీ సభ్యులు పెండెం రామానంద్ దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, ములుకల మనీష్, దేవాండ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని శుక్రవారం వేకువ జామున నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వరుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నానన్నారు.

నర్సంపేట లో

శ్రీ భూ నీ ళసమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఉదయం 4 గంటల నుండి స్వామివారికి అంగరంగ వైభవంగా పంచామృత స్నాపన అభిషేకం జరిగినది. అనంతరం అలంకరణ 5 గంటలకు ఉత్తర ద్వార దర్శనంజరిగింది.ఆ శ్రీయపతినీ భక్తులందరూ ఉత్తర ముఖముగా దర్శనం చేసుకుని తన్మయత్వానికి లోనై భక్తులు పరవశులయినారు.అనంతరం సేవా కాలము పాశుర విన్నపము ఆరగింపు తీర్ధ ప్రసాద వితరణ జరిగినది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు స్వామివారిని భక్తులు దర్శనం చేసుకుని ధన్యులు అయినారు.భక్తుల మనో భావాలు స్వామివారు తీర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని ఎర్ర జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో వెన్ శెట్టి శ్రీనివాస్,దుబ్బా రమేష్,రామగోని సుధాకర్ గౌడ్,భక్తులు శిరీష,శైలజ,సత్యవతి,పద్మ లక్ష్మి,శ్రీవిద్య,సంధ్య,సుకన్య ప్రధానార్చకులు రామానుజాచార్యులు ఆలయ చైర్మన్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకున్న పెండెం రామానంద్

నర్సంపేట లోని శ్రీ వెంకటేశ్వర స్వామిని టీపిసీసీ సభ్యులు పెండెం రామానంద్ దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, ములుకల మనీష్, దేవాండ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

**చౌటుప్పల్,జనవరి 10(నినాదం న్యూస్):** ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిఅన్నారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారంలో శ్రీ ఆది మహావిష్ణువు ఆలయ తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలు, స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా సందర్శించుకున్నారు. దర్శనానికి వచ్చిన కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి కుటుంబానికి ఆలయ పాలకవర్గం, స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిబావం



పెంపొందించుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆయురారో గ్యాల తో చల్లగా ఉండాలని ప్రార్థించారు. కళ్యాణ మండపంలో నిర్వహించిన స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవంలో స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామివారి కల్యాణ మహో త్సవాన్ని ఎమ్మెల్యే దంపతులు వీక్షించారు. దేవస్థానం అధ్యక్షు డు వరకాంతం జంగారెడ్డి పుష్ప దంపతులు, రాజగోపురం దాత బక్క భీమిరెడ్డి - మంజుల దంపతులు పాల్గొన్నారు.

# నరేందర్ బాగున్నావా అంటూ... ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరింపు

**కోదాడ/అనంతగిరి, జనవరి 11(నినాదం న్యూస్):** కష్టపడ్డ కార్యకర్తలకు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఎప్పుడు సముచిత స్థానం కల్పిస్తుంది అనేదానికి ఉదాహరణగా అనంతగిరి మండలం వాయిలసీంగారం గ్రామంలో శు క్రవారం ఓ ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. అనంతగిరి మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే తన పర్యటనను రెండు రోజులుగా కొనసాగిస్తుంది. ఇదే క్రమంలో శుక్రవారం సైతం ఉదయం



వాయిలసీంగారం గ్రామంలో గ్రామపంచాయతీ నూతన భవనం, అంగనవాడి నూతన భవనం శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే వచ్చారు. మొదటగా గ్రామంలో చేరుకున్న ఎమ్మెల్యే గ్రామానికి చెందిన కార్యకర్త ఆకారపు నరేందర్ ఇంటి వద్ద ఆగి, లోపలకు వెళ్లి నరేందర్ వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. నరేందర్ బాగున్నావా అంటూ యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. కష్టపడ్డ కార్యకర్తను ఏప్పటికీ ఎమ్మెల్యే గుర్తుంచుకుంటుందంటూ.. నరేందర్ ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ఫోటో దిగి వారితో కొద్దిసేపు ముచ్చటించి అక్కడి నుంచి అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు వెళ్లారు. నేరుగా ఎమ్మెల్యే ఇంటికి రావడంతో నరేందర్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# ములుగుపల్లి హై స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**మహాముత్తారం, జనవరి 10(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందస్తు సంక్రాంతి సంబరాలను విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఆవరణలో తరగతుల వారీగా అందమైన చుక్కల రంగవల్లికలు వేసి వివిధ రకాల సందేశాలను చాటి చెప్పారు. హరిదాసులు గొబ్బెమ్మలు వరి కంకులు, రోడ్డు సేఫ్టీ తదితరాలతో రంగురంగుల ముగ్గులు వేసి చూపరులను ఆకట్టుకొన్నారు. విద్యార్థులు ఈ సందర్భంగా గాలి పటాలు ఎగుర వేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు గొప్పవని ముఖ్యంగా సంక్రాంతి పండుగ అంటే రైతులకు ఇష్టమైన పండగ అని, పిల్లలకు కూడా చాలా ఇష్టమని అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గులు వేయడం వల్ల పిల్లల్లోదాగి ఉన్న కళాత్మకత వెల్లి విరుస్తుందని తెలిపారు. ప్రతీ ఒక్కరూ సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్, అనిల్ నాయక్, సకరం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, చంద్రకళ,పెనుకుల యాదగిరి, జి..సుధాకర్ రెడ్డి వెంకటేష్, స్తంబంపల్లి(పి.పి) ఉపాద్యాయులు భూక్యా రవి నాయక్ పాల్గొన్నారు.

# స్కూల్ బ్యాగ్స్ నోట్ బుక్స్ పంపిణీ




**మంగపేట, జనవరి 10 ( నినాదం న్యూస్ ) :** మండలంలోని నరసింహసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గొందిగూడెం ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం నరసింహసాగర్ గ్రామానికి చెందిన ఈడ్పుగంటి దేవేందర్ స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ ఉచితంగా పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు తన వంతు సహకారం అందించాలనే సంకల్పంతో మండల విద్యాశాఖాధికారిణి పొదెం మేనకను సంప్రదించి సుమారు 5000 రూపాయల విలువ చేసే బ్యాగ్స్, నోట్ బుక్స్ ను విద్యార్థులకు అందించినట్లు దేవేందర్ తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారిని పొదెం మేనక మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువులకు ఆర్థిక వనరులు ఆటంకంగా మారుతున్న తరుణంలో దాతలు ముందుకు వచ్చి వారి చదువులకు తమవంతు సహకరించడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. దేవేందర్ స్ఫూర్తితో మరింతమంది దాతలు ముందుకు వచ్చి పేద విద్యార్థులకు సహాయం అందించాలని మేనక కోరారు. అనంతరం గొందిగూడెం ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు బ్యాగులు బహూకరించిన దేవేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల సూక్య, గ్రామస్తులు శ్రీకాంత్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ జిల్లా కమిటీ సభ్యుడిగా వెంకటస్వామి

**మహాముత్తారం, జనవరి 10 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలం కొర్లకుంటకు చెందిన మొక్కర వెంకటస్వామిని యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ జిల్లా కమిటీ సభ్యుడిగా నియమించినట్లు ఆర్టిఐ జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, కాటారం సబ్ డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ తెలిపారు. 2020లో సమాచార హక్కు చట్టం ఉద్యమకారుడుగా, మండల కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహించి ప్రభుత్వ అధికారులలో ప్రశ్నించే గొంతుకై పని చేసిన ముక్కర వెంకటస్వామి సమాచార హక్కు చట్టం అర్జీల ద్వారా అవినీతికి తావు లేకుండా పేద ప్రజలకు న్యాయం జరిగే విధంగా కృషి చేశాడని వారు తెలిపారు.

# షెజ్వాన్ చికెన్ లాలీపాప్..

## టేస్ట్ అదరిపోతుంది..



Main ingredient
1/2 kilograms chicken
1 Numbers egg
1 As required green chilli sauce
2 cup spring onions
1 As required schezwan sauce
1 As required red chilli sauce
For the main dish
1/2 kilograms chicken
1 Numbers egg
1 As required green chilli sauce
2 cup spring onions
1 As required schezwan sauce
1 As required red chilli sauce
For tempering
1/2 kilograms chicken
1 Numbers egg
1 As required green chilli sauce
2 cup spring onions
1 As required schezwan sauce
1 As required red chilli sauce

షెజ్వాన్ చికెన్ లాలీపాప్ చైనీస్ స్టైల్ డిష్. నిజంగా ఇది ఆకలి తీరుస్తుంది. పైగా అతిథులని కూడా ఈ రెసిపీ బాగా ఆకర్షిస్తుంది. ఈ రెసిపీని మీరు ఇంట్లో కూడా బాగా తయారు చేసుకుని ఎంజాయ్ చేయొచ్చు. అయితే ఈ రెసిపీ కొంచెం కారంగా ఉంటుంది కనుక కావాలంటే నిమ్మరసం వేసుకుని తీసుకోవచ్చు. అయితే ఈ రెసిపీని ఎలా తయారు చేసుకోవాలి, దానికి కావలసిన పదార్థాలు ఏమిటి అనేది ఇప్పుడు మనం తెలుసుకుందాం.

షెజ్వాన్ చికెన్ లాలీపాప్.. టేస్ట్ అదరిపోతుంది..

ముందుగా ఒక బౌల్ లో చికెన్ వేసుకుని అందులో అల్లం వెల్లుల్లి పేస్ట్, పచ్చి మిర్చి సాస్, రెడ్ చిల్లీ సాస్, సోయా సాస్ మరియు కారం వేసుకుని కలుపుకోవాలి. అలానే అందులోనే షెజ్వాన్ సాస్ కూడా వేసుకుని కలిపి కాసేపు పక్కన ఉంచుకోవాలి.

అందులో గుడ్డు, కొద్దిగా కార్న్ ఫ్లోర్ వేసి కలుపుకోవాలి. ఇప్పుడు మైదా, వరి పిండి కూడా వేసి పదార్థాలన్నింటినీ బాగా కలుపుకోండి.

ఒకసారి ఇవన్నీ బాగా మిక్స్ అయిన తర్వాత నూనెని ఒక పాన్ లో వేసి నూనె బాగా వేడెక్కిన తర్వాత వీటిని అందులో గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చే వరకూ వేయించుకోవాలి.

ఇప్పుడు ఒక పాన్ తీసుకొని అందులో కొద్దిగా నూనె వేసి తురిమిన వెల్లుల్లి, పచ్చిమిర్చి వేసి వేయించుకోవాలి. ఆ తర్వాత ఉల్లికాడలు, గ్రీన్ చిల్లీ సాస్ మరియు షెజ్వాన్ సాస్ వేసుకుని కొద్దిగా నీళ్లు పోసుకుని బాగా మరిగించండి. ఇప్పుడు ఒక చిన్న కప్ లో కార్న్ ఫ్లోర్ ని వేసి దానిలో నీళ్ళు వేసి ఉండలు లేకుండా మిక్స్ చేసుకోవాలి. దీనిని పాన్ లో వేస్తే అది థిక్ గా అవుతుంది.

ఇప్పుడు ఈ మిశ్రమంలో లాలీపాప్స్ వేసుకుని గ్రేవి అంతా కూడా చికెన్ ముక్కలకి అంటే లాగా కలుపుకోవాలి. అంతే రెసిపీ రెడీ అయిపోయింది హ్యాపీగా ఈ రెసిపీని తిని ఎంజాయ్ చేయండి.




# ఇలా చీర కట్టుకోండి..

## పొడుగ్గా, నాజుగ్గా కనిపిస్తారు..



ఎత్తు తక్కువగా ఉన్న స్త్రీలు చీర కట్టుకోవడానికి వెనుకాడుతున్నారు. ఎందుకంటే చీర ధరించడం వల్ల తమ ఎత్తు మరింత తక్కువగా కనిపిస్తుందని వారు భావిస్తున్నారు. అయితే, తక్కువ ఎత్తు ఉన్న మహిళలు టెన్షన్ పడాల్సిన పనిలేదు.

ఈ రోజుల్లో అబ్బాయిలు, అమ్మాయిల వేషధారణ పూర్తిగా మారిపోయింది. ఇంతకుముందు అమ్మాయిలు చీరకట్టుకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు. ఇప్పుడు వెస్టన్ డ్రెస్సులకు ఓటు వేస్తున్నారు. అయితే, ఇప్పటికీ చీర కట్టుకున్న తర్వాత స్త్రీల అందం రెట్టింపు అవుతుంది. ఆఫీస్, ఇంట్లో ఏదైనా ఫంక్షన్, ఎప్పుడైనా సరే చీర కట్టుకున్న తర్వాత చాలా మంది మహిళలు పొగడ్తలు అందుకుంటారు. అందరిలో స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలవాలంటే చీర కట్టాల్సిందే. చీరకట్టులో ఉన్న అందం.. మిగతా దుస్తులు ధరిస్తే రాదు. ఎన్ని డ్రెస్సింగ్ స్టైల్స్, ఫ్యాషన్ ఉన్నా... చీరకున్న ప్రాముఖ్యత వేరు. చాలా మంది మహిళలకు చీరలంటే ఎంతో ఇష్టం. విదేశీ మహిళలు కూడా భారతీయ చీరలపై ఆసక్తి చూపుతారు. చీర అనేది ఏ సందర్భంలోనైనా ధరించవచ్చు. మెజారిటీ మహిళలు ప్రతిరోజూ చీరలనే ఎక్కువగా కట్టుకుంటారు. ఎందుకంటే వారి అసలైన అందం కనిపించేది చీరకట్టులోనే.



కానీ ఎత్తు తక్కువగా ఉన్న స్త్రీలు చీర కట్టుకోవడానికి వెనుకాడుతున్నారు. ఎందుకంటే చీర ధరించడం వల్ల తమ ఎత్తు మరింత తక్కువగా కనిపిస్తుందని వారు భావిస్తున్నారు. అయితే, తక్కువ ఎత్తు ఉన్న మహిళలు టెన్షన్ పడాల్సిన పనిలేదు. ఈ చిట్కాలు ఫాలో అయితే మీరు పొడుగ్గా, నాజుగ్గా కనిపిస్తారు. ఇంతకీ ఆ చిట్కాలేంటో ఓ లుక్కేద్దాం.

**సరైన చీర ఎంపిక..**

చీరకట్టులో పొడుగ్గా కనిపించాలంటే చీర ఎంపిక చాలా కీలకం. ఎత్తు తక్కువగా ఉన్న స్త్రీలు వెడల్పాటి బార్డర్లు ఉన్న చీరలను ధరించడం మానుకోవాలి. ఎందుకంటే ఎక్కువ బార్డర్ ఉన్న చీరలు మీ తక్కువ ఎత్తును హైలెట్ చేస్తాయి. అందుకే ఎప్పుడూ చిన్న బార్డర్ ఉన్న చీరనే ధరించండి. సన్నని అంచులతో ఉన్న చీరలు మిమ్మల్ని పొడువుగా, నాజుగ్గా కనిపించేలా చేస్తాయి.

**తేలికైన చీరలు..**

ఎల్లప్పుడూ సాఫ్ట్ ఫాబ్రిక్ చీరను కట్టుకోవడానికి ప్రయత్నించండి.బనారసి సిల్క్, కంజీవరం సిల్క్, ఆర్ట్ సిల్క్, అస్సాం సిల్క్ చీరలు హెవీ వెయిట్. ఈ హెవీ వెయిట్ సిల్క్ చీరలు మిమ్మల్ని పొట్టిగా, బరువుగా కనిపించేలా చేస్తాయి. అందుకే.. ఆధునిక తేలికపాటి పట్టు చీరల్ని ఎంపిక చేసుకోండి. ఈ చీరలు శరీరానికి దగ్గరగా అతుక్కొని ఉంటాయి. ఇవి మిమ్మల్ని సన్నగా, పొడుగ్గా ఉండేలా చూపిస్తాయి. షిఫాన్ లేదా జార్జెట్ చీరలను ధరిస్తే.. మీరు హైట్‌గా కనిపిస్తారు.



**చారల చీరలు..**


మీరు పొట్టిగా ఉన్నట్టయితే.. నిలువుగా ఉండే చారల చీరలను ఎంచుకోండి. వర్టికల్ స్ట్రిప్స్ ఉండే శారీస్ మిమ్మల్ని ఆకర్షణీయంగా కనిపించేలా చేస్తాయి. అయితే, చారల చీరలు కట్టేటప్పుడు.. ఎక్కువ బార్డర్ ఉన్న వాటిని సెలెక్ట్ చేసుకోవద్దు. బార్డర్ తక్కువ ఉండేలా చూసుకోండి. అంతేకాకుండా.. చీరకట్టులో పొడుగ్గా కనిపించాలంటే.. ముదురు రంగు చీరల్ని సెలెక్ట్ చేసుకోండి.

**ఇవి కూడా ముఖ్యం..**

అన్నీ చీరలే కదా.. ఏదైనా ఒకటే అనుకోవద్దు. కొన్ని చీరలు మీకు సెట్ కాకపోవచ్చు. చీరల్ని మన ఫిజిక్ ఆధారంగా ఎంచుకోవాలి. బరువు, ఎత్తును బట్టి ఎంచుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల అందంగా కనిపిస్తారని వారు తెలిపారు. అదే విధంగా.. లోపల ధరించే పెట్టీ కోట్స్, లంగాలు కూడా చీర రంగుకు మ్యాచింగ్‌లోనే ఉండాలే చూసుకోండి. ఇలా చేయడం మీరు మరింత అందంగా కనిపిస్తారు. అలాగే, చీరలకు ఏ నగలు సెట్ అవుతాయో అవే వాడటం మంచిది. అలాగే, చీరల కలర్‌కి సూటయ్యే ఫుట్ వేర్ వేయాలని నిపుణులు చెబుతున్నారు.

**బ్లౌజ్ డిజైన్..**

చీర కట్టుకున్న తర్వాత పొడుగ్గా కనిపించాలంటే బ్లౌజ్ డిజైన్ ఎంపిక కూడా ముఖ్యమైనది. మీరు ఎత్తు తక్కువగా ఉన్నట్లయితే, నెక్లెస్ బ్లౌజ్ ధరించకండి. మీ కంఫర్ట్‌కి అనుగుణంగా ఎ-నెక్ లేదా డీప్ నెక్ బ్లౌజ్‌ని ఎంపిక చేసుకోండి.



# పారమిత స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబురాలు



**కరీంనగర్, జనవరి 10(నినాదం న్యూస్ ):** స్థానిక మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబురాలను పారమిత పాఠశాలల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో విధ్యార్థులు, మాతృమూర్తులు వేసిన ముగ్గులు ఉపాధ్యాయినిలు ఏర్పాటు చేసిన బొమ్మలకొలువు, మాతృమూర్తులు స్వయంగా తయారు చేసిన తెలంగాణ పిండివంటకాల స్టాల్స్ అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ, జ్యోతిష్యశాస్త్రం, తెలుగు పంచాంగం.ప్రకారం సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి సంచారం చేసిన సమయంలోనే మకర సంక్రాంతి పండుగ ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జనవరి 14వ తేదీన మకర సంక్రాంతి పండుగ వచ్చింది. సంక్రాంతి పండుగ రోజున గంగిరెద్దుల ఆటలు, తొలుబొమ్మలాటలు, గాలిపటాల సందడి, హరిదాసుల కీర్తనలు, బసవన్న చిందులు, బోగి మంటలు, కోడిపందాలతో, రంగు రంగుల ముగులతో ఇంటిల్లిపాది ఆనందంగా గడుపుకునే తెలుగువారి పండుగ. ఈ సమయంలో ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యం మేరకు దానధర్మాలు చేయాలి. ఈ దానధర్మాలకు ఇంటి ముందు వేసే ముగ్గులకు ఉన్న సంబంధాన్ని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పారమిత పాఠశాలల డైరెక్టర్లు, ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద్, హనుమంతరావు, టి.యస్వి. రమణ, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్ సమన్వయకర్తలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల ఆశలు వమ్ము చేయం




**కరీంనగర్, జనవరి 10(నినాదం న్యూస్ )** గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం లో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలో క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ లో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ అనుబంధ తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించిన సందర్భంగా ఆయన ఆశావర్కర్లతో మాట్లాడారు. ఆశావర్కర్లు ప్రజలకు అందించిన సేవలు ప్రశంసనీయమైనవని, ముఖ్యంగా కరోనా సమయంలో అందించిన సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కూడా ఆశా వర్కర్ల తోడ్పాటు ఉందన్నారు. ఆశా వర్కర్ల సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తుందని, అందుకే వారి సమస్యల పరిష్కరం విషయంలో ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లు పెట్టుకున్న ఆశలను వమ్ము చేయమని ఆయన స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నిరాశాజనంగా ఉందని, ఈ కారణంగానే ఆశా వర్కర్ల సమస్యలను తీర్చడంలో కొంత జాప్యం జరుగు తోందన్నారు. ఎమ్మెల్యేగానే కాకుండా ఒక డాక్టర్ ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిపూర్ణంగా తెలుసన్నారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని, సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఈ సందర్భంగా ఆశావర్కర్లకు హామీ ఇచ్చారు. వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశావర్కర్లకు 18,000 రూపాయల స్థిరమైన వేతనం ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఎమ్మెల్యేకు అందించిన వినతిపత్రంలో ఆశావర్కర్లు కోరారు. అలాగే ఆశావర్కర్లకు పదోన్నతులు, ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత,ప్రసూతి సెలవులు,పెండింగ్ బకాయిలు చెల్లింపు, ఆస్పత్రులలో రెస్ట్ రూం ఏర్పాటు వంటి తదితర సమస్యలు పరిష్క రించాలని ఆశావర్కర్లు ఆ వినతిపత్రంలో ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎన్.రజిత, ఉపాధ్యక్షురాలు కె. వెంకటలక్ష్మి, కె రజిత, ఎ.రజిత, జ్యోతి,రమ, పద్మతోపాటు తిమ్మాపూర్, మానకొండూర్, గన్నేరువరం,బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాలకు చెందిన ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు





**కోదాడ /అనంతగిరి జనవరి 10 (నినాదం న్యూస్):** అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... కనుమరుగైపోతున్న వివిధ పండుగల విశిష్టతను భారత గ్రామీణ సాంప్రదాయాలను నేటి తరం వారికి అందించాలని కళాశాలలో ఈ సంబరాలను నిర్వహించామన్నారు. సంస్కృతిక కళ ఉట్టిపడేలా వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. పండుగను పురస్కరించుకొని విద్యార్థినీలకు అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేసామని కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు సైతం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధులు జైపాల్ రెడ్డి, పాండురంగ ప్రసాద్, భూపతిరావు, వివిధ భాగాల అధిపతులు, బోధన, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరాములపల్లి ప్రభుత్వ పాఠశాలలో ముగ్గుల పోటీలు



**జమ్మికుంట, జనవరి 10 (నినాదం న్యూస్) :** ఇల్లంతకుంట మండలం శ్రీరాములపల్లి ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందస్తు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూక సురేష్ బాబు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేత ముందస్తు ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగిందని పిల్లలందరూ కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జనవరి 26వ తేదీన బహుమతులను అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నేటి నుండి ప్రారంభం కానున్న సంక్రాంతి సెలవులను విద్యార్థులు ప్రశాంతంగా జరుపుకోవాలని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు ప్రమాదాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా వారిని జాగ్రత్తగా చూసుకుంటూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ జలజ టి నందన నికిత స్వాతి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# సంజీవరెడ్డిని పరామర్శించిన గుత్తా సుఖేందర్ రెడ్డి



**చింతపల్లి , జనవరి 10(నినాదం న్యూస్):** మండలం లోని వింజమూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డిని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు.దొంతం సంజీవరెడ్డి తల్లి దొంతం బుచ్చమ్మ కొద్దిరోజుల క్రితం స్వర్గస్థులైనారు. ఈ విషయం తెలుసుకున్న గుత్తా సుఖేందర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి బుచ్చమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, నర్సిరెడ్డి, ఈరటి మల్లేశు, శ్రీనివాస్, మోహన్, యాదయ్య, తదితరులు ఉన్నారు.

# ఉజ్జిని ద్రౌపతమ్మ మృతి బాధాకరం



**చింతపల్లి, జనవరి 10(నినాదం న్యూస్):** మండలంలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన ఉజ్జిని ద్రౌపపతమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం గడియగౌరారం గ్రామంలో ద్రౌపతమ్మ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉజ్జిని విద్యా సాగర్ రావు, ఉజ్జిని రఘురాం రావు, వరికుప్పల వెంకట్రాములు రమావత్ తులిసిరామ్, తదితరులు పాల్గొన్నారు.